ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నలభై సంవత్సరాల వయసులో ఉన్నపుడు వారిపై వహీ (అల్లాహ్ యొక్క సందేశము) అవతరణ జరిగింది

అబుల్లాహ్ ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖనం : ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నలభై సంవత్సరాల వయసులో ఉన్నపుడు వారిపై వహీ (అల్లాహ్ యొక్క సందేశము) అవతరణ జరిగింది. తరువాత మక్కాలో పదమూడు సంవత్సరాలు నివసించినారు. తరువాత వలస వెళ్ళమని (అల్లాహ్ చే) ఆదేశించబడినారు. ఆయన మదీనా కు వలస వెళ్ళినారు. అక్కడ పది సంవత్సరాలు గడిపినారు. తరువాత ఆయన (సల్లల్లాహు అలైహి వసల్లం) పరమవదించినారు”. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ఇబ్న్ అబ్బాస్ రజియల్లాహు అన్హుమా ఇలా తెలియ జేస్తున్నారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై దివ్య (ఖుర్’ఆన్) అవతరణ జరిగింది. అది వారు నలభై సంవత్సరాల వయసులో ఉండగా మొదలైంది. అవతరణ మొదలైన తరువాత వారు మక్కాలో పదమూడు సంవత్సరాలు నివసించినారు. అపుడు మదీనాకు వలస వెళ్ళమని ఆదేశించబడినారు. అక్కడ ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం పది సంవత్సరాలు గడిపినారు. తరువాత వారు అరవై మూడు సంవత్సరాల వయసులో పరమవదించినారు.

http://www.sunnah.global/hadeeth/te/show/65050